వడం నిమిత్తార్థమే. రామం కూడా లేచేడు. అక స్మాత్తుగా రామానికో దృశ్యం కనిపించింది. అత



నికళ్ల నతడు నమ్మలేక పోయేడు. అతని ఎదురు గుండా కమల తన రెండు కరములు గుమాస్తా కం ఠానికి మెలివెట్టి తనివితీరి నన్ని ముద్దులు పెట్టు కుంది. ఇంతలో రామం పిస్టల్ తో వారియెదుట యమధర్మరాజులా నిలబడ్డాడు. ఇంతలో కమల గుమాస్తా తలమీద టర్బన్ తొలగించింది. చూ స్తూవుండగా గుమాస్తా రత్నలా మారిపోయేడు. పొంగిపొంగి వస్తూవున్న దుఃఖా న్నాపుకోలేక బిగ్గరగా కమలాన్ని రత్నని తనచేతుల్లోకి చేర్చు కుని ఆనందభాష్పాలు విడిచిపెట్టేడు. తదుపరి వారు అతిసంతోషముగా గృహానికి వెళ్ళేరు. కమలాన్ని వివాహమాడేడు రామం " కమలా నాథా ప్రతిజ్ఞ యేమైనది " అందిరత్న. ఇంకయే మనుటకు తోచక " భారతాంగనా బద్ధకంకణ ము. " అని ఒకచిరునవ్వు నవ్వేడు రామం..

# పిచ్చిప్రశ్నలు

అయ్యల సోమయాజుల సుబ్బారావు.

(విశాఖపట్నంలో)

పాపం చేసుకున్న వాడికి యముడుశిక్షగా ను బ్రహ్మణ్యం అయ్యరు హోటల్లో భోజనంచె య్యమంటాడట నిజమేనా ? "

వీధుల్లో మునిసిపాలిటీ కాలవలకీ హోటళ్ళలో గ్లాసులకీ పోటీలు జరుగుతున్నాయట ! ఎందుకోసం ? ఎంతమట్టుకు నిజం ? "

అయ్యరుండటేమీద పడితే అయ్యరుమీదపడేవాళ్ళెవరు ? పెరుగు గంప వాళ్ళేనా ?

అతివృష్టి, అనావృష్టిని కొంతదూరం పలుపులు పరచినట్లున్ను, కొంతదూరం మంట్లుపలిచినట్లున్ను మెయిన్ రోడ్డుంటే పలుపులమీద నడిచిన పావనాత్ముడు ముళ్ళమీద నడిస్తే మ్యునిసిపాలిటీ వట్టిమూర్ఖురాలై పోదూ ?

కొళాయిలదగ్గఱ నీళ్ళకోసం బిందెలూ, బిందెలూ దొమ్ములాడుకొని బద్దలై పోతూంటే ఇత్తడిదుకాణాల వాళ్ళ కెంతలాభ ముంటుంది ?

పనికి బద్ధకించి రోగమని చెప్పుకొనే పెద్దమనుష్యులు పుష్పాటేటివారు ఖుల్లుకట్టుకొని యేం దుకు బసపెట్టకూడదూ ?

అసలే ఆనందంగా వుంటే విజయనగరంలో లాగ పాకీవాళ్ళు పట్నంలోకూడా సమ్మెక యింకెంత బ్రహ్మానందంగా వుంటుందో

హోటల్లో కంపునెయ్యి వేస్తారుట అ తిండి తింటూన్న హెల్తాఫీసరు నెయ్యి మా గావుందన్నాడుట కాదూ ?

కోమల విలాసుకీ, శివశంకర విలాసుకీ లోగొప్ప ? గ్లాసుల గలగలల్లోనా ? ద గలగలల్లోనా ? అక్కడ తిన్నవాళ్ళ గులగులల్లోనా ? ఎందులో ?